సంద పొద్దు అందాలున్న చిన్నదీ... యేటి నీట తానాలాడుతు ఉన్నదీ.... ॥ 2 ॥

బొమ్మలా, ముద్దుగుమ్మలా... పువ్వులా, పాల నవ్వులా...

మెరుపు తీగమల్లె తలుకుమంటే... ఈ అద్దాల వళ్ళంత ముద్దాడుకోన...

సంద పొద్దు అందాలున్న చిన్నదీ... యేటి నీట తానాలాడుతు ఉన్నదీ....

ఆకతాయి బుల్లోడల్లె అల్లరెడితే... రాలుగాయి రాగాలన్ని రచ్చబెడితే...

ఎవ్వరైన చూశారంటే అల్లరైపోతానయ్యో... ఎన్నెలంటి బతుకంత చీకటై పోతాదయ్యో...

దీపమల్లె నేనుంటాను... తీపి రేపు తెస్తుంటాను... ॥ 2 ॥

కలువ పువ్వు నువ్వై.. యెలుగు నేనై.. ఎలతేటి పాటల్లె చెలరేగిపోన.... ఆ...

ముత్యమంటి వొళ్లు తడిసి ముద్దు పుడితే... గుండెలోన ఎండకాసి ఆరబెడితే...

ఆశలారి పోకుండా.. ఊసులాడుకోవాలి... ఊసులెండి పోకుండా... ఊట కోర్కెలుండాలి...

గువ్వలాంటి జోడుండాలి.. యవ్వనాల గూడేయాలి... ॥ 2 ॥

నిన్ను అనను చూసి ద్రిష్టి తీసి... ఆ.. లోకాల దేవుళ్లే దీవించి పోవాలి...

సంద పొద్దు అందాలున్న చిన్నదీ... యేటి నీట తానాలాడుతు ఉన్నదీ....

బొమ్మలా, ముద్దుగుమ్మలా... పువ్వులా, పాల నవ్వులా...

మెరుపు తీగమల్లె తలుకుమంటే... ఈ అద్దాల వళ్ళంత ముద్దాడుకోన...

సంద పొద్దు అందాలున్న చిన్నదీ... యేటి నీట తానాలాడుతు ఉన్నదీ....

www.telugulyrics.org